క్లుప్తంగా

పచ్చి రొట్ట విత్తనాలు పంపిణీ



విత్తనాలు అందిస్తున్న ప్రదీప్‌రెడ్డి

తల్లాడ: మండలంలోని కుర్నవల్లి సొసైటీ కార్యాలయంలో రైతులకు బుధవారం పచ్చి రొట్ట విత్తనాలను సొసైటీ చైర్మన్ అయిలూరి ప్రదీప్‌రెడ్డి పంపిణీ చేశారు. సబ్సిడీపై జీలుగులు, పిల్లి పెసల విత్తనాలను ఆధార్ కార్డ్, పాస్ బుక్ ఆదారంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఈఓ నాగేశ్వరరావు, రైతులు కోటారెడ్డి, శివారెడ్డి, సీఈఓ నరసింహారెడ్డి పాల్గొన్నారు.

రైతులు అప్రమత్తంగా వ్యవహరించాలి



మాట్లాడుతున్న వేణుగోపాలరావు

వైరా: వానాకాలం పంటల సీజన్ మొదలవుతున్న నేపథ్యాన రైతులు విత్తనాల కొనుగోళ్ల విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలని టీడీపీ రైతువిభాగం మండల అధ్యక్షుడు అమరనేని వేణుగోపాలరావు సూచించారు. వైరా లోని టీడీపీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ గుర్తింపు పొందిన దుకాణాల్లోనే విత్తనాలు కొనుగోలు చేసి రసీదు పొందాలని తెలిపారు. అలాగే, నకిలీ విత్తనాలు విక్రయిస్తున్న వ్యాపారులపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. నాయకులు మందడపు మధుసూదన్‌రావు, తుళ్లూరి కోటేశ్వరరావు, చెరుకూరి చలపతిరావు, మొత్కూరి వెంకటేశ్వరరావు, కిలారు సురేందర్ పాల్గొన్నారు.

ఓసీ ఉద్యోగికి సన్మానం



వెంకటేశ్వర్లు దంపతులను సత్కరిస్తున్న పీఓ నర్సింహారావు, కార్మికులు

సత్తుపల్లి: మండలంలోని కిష్టారం ఓసీలో అడిషనల్ మేనేజర్‌గా పని చేస్తున్న కె.వెంకటేశ్వర్లు పదవీ విరమణ సందర్భంగా బుధవారం జేవీఆర్ ఓసీలో అధికారులు, కార్మికులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కిష్టారం ఓసీ పీఓ నర్సింహారావు, మేనేజర్ విక్రమ్‌బాబు, పీఈ రమణారావు, టీబీజీకేఎస్ ఫిట్ సెక్రటరీ గద్దె మురళీకృష్ణ, రమేష్‌బాబు, సంక్షేమాధికారి విజయ్ సందీప్, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ నిధుల్లో కోత పెట్టిన కేంద్రం

సత్తుపల్లిరూరల్: దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక ఉపాధిహామీ పథకం నిధుల్లో కోత విధించడమే కాక నిబంధనలు కఠినతరం చేసిందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు దండు ఆదినారాయణ విమర్శించారు. మండలంలోని కిష్టారంలో జరుగుతున్న ఉపాధిహామీ పనులను బుధవారం పరిశీలించిన ఆయన కూలీలతో మాట్లాడారు. ఇకనైనా కూలీలకు రోజుకు రూ.600లు చెల్లించడమే కాక కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. అలాగే, కొత్తగూడెంలో ఈ నెల 4న జరగనున్న బహిరంగ సభకు తరలిరావాలని కోరారు. ఈ సమావేశంలో సత్యవతి, పద్మ, రాములమ్మ, వెంకటమ్మ, సరోజిని, వెంకటలక్ష్మి, పావని, జానమ్మ, రాములమ్మ, వెంకటేశ్వరమ్మ పాల్గొన్నారు.

సబ్సిడీపై ఎల్‌ఈడీ బల్బులు



ఎల్‌ఈడీ బల్బులను అందజేస్తున్న సర్పంచ్ తిరుపతిరావు

బోనకల్: మండలంలోని ఆళ్లపాడు గ్రామపంచాయతీలో సర్పంచ్ మర్రి తిరుపతిరావు ప్రభుత్వ సబ్సిడీపై గ్రామస్తులకు ఎల్‌ఈడీ బల్బులను బుధవారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒక్క ఎల్‌ఈడీ బల్బు రూ.25లకు అందించడం జరుగుతుందన్నారు. ఒక్కొక్క కుటుంబానికి 5 బల్బులను 3సంవత్సరాల వారంటీతో అందిస్తున్నామన్నారు. ఈ బల్బు వలన విద్యుత్ బిల్లు తక్కువ వస్తుందని ఈ అవకాశాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

విద్యార్థులకు అభినందనలు

ఎర్రుపాలెం: మండలంలోని నర్సింహాపురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో 4వ తరగతి చదువు పూర్తి చేసుకున్న 15 మంది విద్యార్థులు ప్రభుత్వం ఏప్రిల్ నెలలో నిర్వహించిన గురుకులాల ప్రవేశ పరీక్షల్లో నూరు శాతం మంది కూడా గురుకులాల్లో సీట్లు సాధించారు. బుధవారం ఈ విద్యార్థులను పాఠశాల హెచ్‌ఎం మద్దిరెడ్డి నాగేశ్వరరెడ్డి, ఎంపీటీసీ శీలం జయలక్ష్మి, ఎస్‌ఎంసీ చైర్మన్ జి.ఏడుకొండలు, పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.

నిద్రావస్థలో నిఘా నేత్రాలు

- పనిచేయని సీసీ కెమెరాలు
- పట్టించుకోని పోలీసులు
- సంవత్సర కాలంగా ఇదే పరిస్థితి

ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానం. ఇదీ పోలీసులు తరచూ చెబుతున్న మాట. అలాంటిది నేర నియంత్రణలో కీలకంగా పనిచేసే నిఘా నేత్రాలు పని చేయకపోయినా పట్టించుకున్న నాథుడు లేదు.





కల్లూరులో పని చేయని సీసీ కెమెరాలు

కల్లూరు: పోలీస్ వ్యవస్థ ప్రమాదాలను, దొంగతనాలను అరికట్టేందుకు ప్రధానంగా సీసీ కెమెరాలు ఎంతగానో దోహద పడతాయని లక్షలు వెచ్చించి సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఇవి గత సంవత్సర కాలంగా పలు చోట్ల పనిచేయడం లేదు. దీంతో అనుకున్న లక్ష్యం నెరవేరడం లేదు. కల్లూరు మండలంలో సుమారు 224 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. వీటిలో చాలా వరకు పని చేయడం లేదు. కల్లూరు పట్టణంలోనే 163 కెమెరాలు ఉన్నాయి. వాటిలో 50 కెమెరాలు పనిచేయడం లేదు. వీటిని పోలీసులు, దాతలు, గ్రామస్తుల సహకారంతో ఏర్పాటు చేయడం జరిగింది. మరమ్మతులకు నోచుకొని సంవత్సరమైనా ఇప్పటి వరకు పట్టించుకునే వారే కరువయ్యారు. వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయడానికి అధికారులు ముందుకు రావడం లేదు.

కేసులు పరిష్కారంలో కీలకం..

సీసీ కెమెరాలు ఏర్పాటైన తర్వాత దీనికి సంబంధించి సిస్టం ఏర్పాటు చేశారు. ఆ సిస్టంకు సీసీలకు అనుసంధానంమై ఉంటుంది. అక్కడ నుంచి సీసీ పుటేజీల ద్వారా ప్రమాదాలు, చోరీలకు సంబంధించి కేసులను పరిష్కరించవచ్చు. సీసీ కెమెరాలు ఉన్నప్పుడు ఇలాంటి సంఘటనలు జరిగిన కొన్ని గంటలలోనే కేసులు పరిష్కారమైన సందర్భాలు ఉన్నాయి.

పెరిగిన ట్రాఫిక్..

కల్లూరు పట్టణంలో ఇటీవల ప్రధాన రహదారి పైన ట్రాఫిక్ విపరీతంగా పెరిగింది. దీంతో రోడ్డు ప్రమాదాలు ఎక్కడెక్కడ జరుగుతున్నాయి. ట్రాఫిక్ ఎక్కడ ఎక్కువగా ఉంది తదితర దృశ్యాలను స్టేషన్‌లో ఉండే పరిశీలించడానికి వీలవుతుంది. ఇప్పటికైనా అధికారులు సీసీ కెమెరాలపై దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

కొత్తవి ఏర్పాటు చేయాలి..



కల్లూరులో సీసీ కెమెరాలు పని చేయక చాలా రోజులు అవుతుంది. ఏదైనా ప్రమాదం కాని దొంగతనం జరిగినప్పుడు సీసీ కెమెరాలు ఎంతగానో దోహద పడేవి. అది గాక ట్రాఫిక్ ఎక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి పోలీస్ అధికారులు కొత్త సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి.

– గునుకుల ఈశ్వరరావు, కల్లూరు

ప్రణాళికలు రూపొందిస్తున్నాం..



కల్లూరులో ప్రధాన రహదారి పైన సీసీ కెమెరాలు పని చేయడం లేదు. వాటిని తొలగించి, కొత్త ప్రాంతాలను గుర్తించి కెమేరాలు ఏర్పాటు చేయనున్నాం. సుమారు రూ. 7.50 లక్షలు ఖర్చు అవుతుందని అంచనా వేసాం. దాతలు, ప్రజల సహకారంతో నూతనంగా కెమెరాలు ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరిస్తాం.

– పి.రఘు, ఎస్సై, కల్లూరు

దూమపానం వద్దు.. జీవితమే ముద్దు..

- ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం



తల్లాడలో దూమపానంపై అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది, తదితరులు

మధిర/తల్లాడ: ప్రపంచ పొగాకు వ్యతిరేఖ దినోత్సవం సందర్భంగా పలు పీహెచ్‌సీలల్లో వైద్యులు పొగాకు వద్దు.. జీవితమే ముద్దు.. అంటూ ర్యాలీ నిర్వహించారు. మధిరలోని దెందుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు పృథ్వీ నాయక్, పల్లె దావఖాన వైద్యురాలు హేమలత, మడుపల్లి బస్తీ దావఖాన వైద్యురాలు సునీత ఆధ్వర్యంలో బుధవారం మడుపల్లి బీసీ కాలనీలో, తల్లాడ పీహెచ్‌సీలో అంతర్జాతీయ పొగాకు వ్యతిరేక దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పారామెడికల్ సిబ్బంది పాల్గొని పొగాకు ఉత్పత్తులైన బీడీ, సిగరెట్, పాన్ మసాలాలను ప్రతి ఒక్కరూ నిషేధించాలని కోరారు. దూమపానాన్ని వ్యతిరేకించాలని తెలిపారు. పొగాకు వాడకం వల్ల వచ్చే వ్యాధుల గురించి కరపత్రాలు పంపిణీ చేసి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో లంకా కొండయ్య, పద్మావతి, కౌసల్య, భారతి, గుర్రం శ్రీనివాస్, నాగేశ్వరరావు, మండల వైద్యాధికారి రత్న మనోహర్, డాక్టర్ అల్తాఫ్, సీహెచ్‌ఓ భాస్కర్, సూపర్‌వైజర్ పెద్ద పుల్లయ్య, రాజేశ్వరీ, వసంత, ఎస్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీ, త్రివేణి, కుమారి, రాజశ్రీ, సిబ్బంది పాల్గొన్నారు.

భక్తాంజనేయ ఆలయ పున:ప్రతిష్ఠ



కొత్తపాలెంలో ధ్వజస్తంభాన్ని ప్రతిష్ఠిస్తున్న దృశ్యం

ఎర్రుపాలెం: మండలంలోని కొత్తపాలెం గ్రామంలో బుధవారం భక్తాంజనేయస్వామి ఆలయ పున:ప్రతిష్ఠ మహోత్సవం బుధవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరిగింది. వేద పండితులు, పురోహితులు, అర్చకుల మంత్రోచ్చరణలతో ధ్వజస్తంభం, భక్తాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠలు, నవగ్రహాలు, శ్రీవిజయ గణపతి, కాశీ విశ్వేశ్వరస్వామి, వల్లీ, దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి, నాగేంద్రస్వామి, సాయిబాబా విగ్రహాలు, గంగానమ్మ, నాభిశిల విగ్రహాలను ప్రతిష్ఠించారు. అనంతరం సామూహిక అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ నాగమణి, ఎంపీటీసీ అప్పమ్మ, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా బొడ్రాయి ప్రతిష్ఠ..

వైరారూరల్: మండలంలోని కొండకొడిమ గ్రామంలో ముత్యాలమ్మ తల్లి బొడ్రాయి ప్రతిష్ఠ, 11వ వార్షికోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ముత్యాలమ్మ తల్లికి పట్టువస్త్రాలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. కనకదుర్గమ్మ తల్లికి పాలభిషేకం నిర్వహించి దుర్గామాత అవతారంలో అలంకరించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని దేవిమాతకు అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు.



వైరారూరల్: బొడ్రాయి వద్ద పూజలు చేస్తున్న భక్తులు

కొనసాగుతున్న విగ్రహ ప్రతిష్ఠ ఉత్సవాలు

వేంసూరు: మండలంలోని మర్లపాడులో జూన్ 3న జరగనున్న నాభిశిల(బొడ్రాయి), ముత్యాలమ్మ సహిత పోతురాజు విగ్రహ ప్రతిష్ఠ వేడుకల్లో భాగంగా బుధవారం విగ్రహాల జలాధివాసం కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా గ్రామంలో ప్రతి ఒక్కరు బిందెలతో నీళ్లు తీసుకొచ్చి విగ్రహాలకు అభిషేకం నిర్వహించారు. అదే విధంగా హోమం ప్రత్యేక పూజలు నిర్వహించారు.



పూజలు చేస్తున్న భక్తులు

ఇళ్ల స్థలాలకు దరఖాస్తు చేసుకోండి



మాట్లాడుతున్న తహసీల్దార్ శ్రీనివాసరావు

కారేపల్లి: ఇళ్ల స్థలాలు లేనివారు స్థలాల కొరకు దరఖాస్తు చేసుకోవాలని సంగరేణి తహసీల్దార్ తూమటి శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం పేరుపల్లి గ్రామంలో సర్పంచ్ అజ్మీర నాగేశ్వరరావు అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. పేరుపల్లిలోని కొత్తగడ్డ ప్రాంతంలో 18 కుంటల ప్రభుత్వ భూమిని గుర్తించామన్నారు. అర్హులైన నిరుపేదలకు ఈ నెల 9న గ్రామ సభ ద్వారా ఒక్కొక్కరికి 75 గజాల స్థలాల పట్టాలు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శ్రీనివాసరావు, గిర్దావర్ (ఆర్ఐ) నరసింహారావు, పంచాయతీ కార్యదర్శి నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

రొట్టమాకురేవులో 22మంది గుర్తింపు..

మండలంలోని రొట్టమాకురేవు గ్రామంలో గుర్తించిన 22 మంది నిరుపేదలకు 9న ఇళ్ల పట్టాలు అందించడం జరుగుతుందని తహసీల్దార్ పేర్కొన్నారు.

దరఖాస్తులు స్వీకరణ..

ముదిగొండ: మండలంలోని వెంకటాపురం, అమ్మపేట, పెద్దమండవ, వల్లాపురం, మాధాపురం గ్రామాల్లో రెవెన్యూ అధికారులు బుధవారం ఇళ్లస్థలాల కొరకు నిరుపేదల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఐదు గ్రామాల్లో 550మంది నిరుపేదలు దరఖాస్తు చేసుకున్నట్లు తహసీల్దార్ శిరీష తెలిపారు.

సంక్షేమ పథకాలు కాంగ్రెస్‌తోనే సాధ్యం

కల్లూరు: కాంగ్రెస్ పార్టీకి ప్రజాదరణ తగ్గలేదని, పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అమలుకావాలంటే కాంగ్రెస్‌తోనే సాధ్యమవుతుందని ఆ పార్టీ నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ పేర్కొన్నారు. కల్లూరులో కాంగ్రెస్ నాయకుడు దారా రంగా స్వగృహంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇటీవలే పార్టీలో చేరిన తాను నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో నాయకులతో సమన్వయంగా వ్యవహరిస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఇదే సమయాన ప్రజా సమస్యల పరిష్కారానికి పాటుపడతానని తెలిపారు. నాయకులు నున్నా రామకృష్ణ, తోటకూరు శేషగిరిరావు, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, మచ్చా వెంకటేశ్వరరావు, భూక్యా శివకుమార్ నాయక్, లక్కిరెడ్డి గోపిరెడ్డి, తేళ్లూరి లాలయ్య, కాటిని చిన్నకేశవ, వేముల కిరణ్, ఎనుముల రాము, ఆళ్లకుంట నరసింహారావు, షేక్ బాజీ, చలమాల రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ సదస్సుకు తరలిరండి

కల్లూరు: ఈ నెల 3న తల్లాడ మండల కేంద్రంలోని ఆర్‌బీ గార్డెన్‌లో మహాజన సోషలిస్టు పార్టీ, ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే జిల్లా సదస్సును విజయవంతం చేయాలని ఎంఎస్‌పీ జిల్లా కోఆర్డినేటర్ ఏపూరి వెంకటేశ్వరరావు మాదిగ అన్నారు. బుధవారం కల్లూరులో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు పార్లమెంట్ ద్వారా చట్టబద్దత కల్పించాలని, తెలంగాణలో జనాభా ప్రాతిపదికన మాదిగలకు 12 శాతం విద్యా, ఉద్యోగ అవకాశాలలో మాదిగ, ఉప కులాలకు రావాల్సి ఉందన్నారు. ఈ సదస్సుకు ముఖ్య అతిధిగా ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు ఎంఎస్‌పీ వ్యవస్థాపకుడు మంద కృష్ణమాదిగ హాజరవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జ్ నల్లగట్ల కోటేశ్వరరావు, కంచెపోగు సురేష్, రాష్ట్ర నాయకులు ఇసినేపల్లి అశోక్ మాదిగ, ఎంఎస్‌పీ నాయకులు రాఘవులు, సందరం, బంతిరామ్, గోపాలస్వామి, వెంకటి, వరదయ్య, యాకోబు, వెంకటి, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఏఎంసీ సెక్రటరీగా బాధ్యతలు స్వీకరణ



సత్యనారాయణను సన్మానిస్తున్న సిబ్బంది

మధిర: మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రత్యేక శ్రేణి కార్యదర్శిగా పూర్తి అదనపు బాధ్యతలతో జి.సత్యనారాయణ బుధవారం మధిర వ్యవసాయ మార్కెట్ యార్డు కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఆయన ప్రస్తుతం సత్తుపల్లి మార్కెట్ కమిటీ కార్యదర్శిగా పనిచేస్తున్నారు. మధిర ఏఎంసీ సెక్రటరీగా పనిచేసిన చొదర్ రెడ్డి ఏప్రిల్ నెలలో మృతి చెందారు. నాటి నుంచి ఖాళీగా ఉన్న వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి పోస్టును పూర్తి ఇన్‌చార్జ్ బాధ్యతలతో సత్యనారాయణను నియమిస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. బాధ్యతలు చేపట్టిన ఆయనను మార్కెట్ కమిటీ సిబ్బంది సన్మానించారు.

దశాబ్ది ఉత్సవాల సన్నాహక సమావేశం



మధిర: సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ సీలార్ సాహెబ్

మధిర/కారేపల్లి: మధిరలో మండల పరిషత్ కార్యాలయంలో, కారేపల్లి మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ప్రజాప్రతినిధులు, అధికారులతో దశాబ్ది ఉత్సవాల సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశాల్లో ఎంపీడీఓలు సీలార్ సాహెబ్, చంద్రశేఖర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను 21 రోజుల పాటు ఘనంగా జరుపుకోవాలన్నారు. జూన్ 2 నుంచి 22 వరకు ప్రతిరోజు వివిధ శాఖల ఆధ్వర్యంలో వారికి కేటాయించిన కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి ప్రభుత్వం చేపట్టిన ఉత్సవాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ రాజేష్, రూరల్ ఎస్సై శ్రీధర్, టౌన్ అడిషనల్ ఎస్సై స్వప్న, ఏఓ అనీల్ కుమార్, ఎంపీటీసీలు, సర్పంచులు, ఎంపీపీ మాలోత్ శకుంతల, జెడ్పీటీసీ వాంకుడోతు జగన్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ట్యాంకులను పరిశీలించిన అధికారులు

ముదిగొండ/బోనకల్: ముదిగొండ మండలంలోని మల్లారం, వల్లభి, పెద్దమండవ, బాణాపురం, కమలాపురం, వల్లాపురం, మల్లన్నపాలెం, పమ్మి, మాదాపురం గ్రామాల్లో ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఎస్సై నరేష్, ఎంపీఓ సూర్యనారాయణ, నీటిపారుదల డీఈ రాంబాబు, వ్యవసాయశాఖ ఏఓ రాధలు బుధవారం పర్యటించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా చెరువులు, రైతు వేదికల్లో కార్యక్రమాలు చేపట్టనున్న నేపథ్యంలో అధికారులు ఆయా గ్రామాల్లోని చెరువులు, రైతు వేదికలను పరిశీలించారు. అదే విదంగా బోనకల్ మండలంలోని చిరునోముల, చొప్పకట్లపాలెం, ముష్టికుంట్ల గ్రామాల్లో ఉన్న ఎమ్‌ఐ ట్యాంకులకు సంబంధించిన పనులు, నీటి నిల్వ సామర్థ్యం, ఉపాధిహామీ పనుల ద్వారా పూడికతీత తదితర పనులను నీటి పారుదల శాఖ, పోలీస్ శాఖల అధికారులు పరిశీలించారు. ఈ కార్యక్రమాలల్లో నీటిపారుదల శాఖ ఏఈలు వేణుగోపాల్‌రావు, భగీరథబాబు, ఎంపీడీఓ వేణుమాదవ్, ఎస్సై కవిత, ఇరిగేషన్ డీఈ శ్రీనివాసరావు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజలంతా కాంగ్రెస్‌ను ఆదరించాలి



పెనుబల్లి: పాతకారాయిగూడెంలో ప్రచారం నిర్వహిస్తున్న మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్

పెనుబల్లి : అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చిన ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుందని, వచ్చే ఎన్నికల్లో ప్రజలంతా కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్, మండల కమిటీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు. మండలంలోని పాతకారాయిగూడెంలో, ఎర్రుపాలెం మండలంలోని అయ్యవారి గూడెం, సఖినవీడు గ్రామాల్లో హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా బుధవారం కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఉచితంగా 18 సంవత్సరాలు పై బడిన బాలికలందరికీ ఎలక్ట్రికల్ స్కూటర్లు అందజేస్తుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలపై రూపొందించిన చార్జ్ షీట్‌ను ప్రజలకు వివరించారు. తెలంగాణ సీఎం కేసీఆర్ నిరుపేదలకు డబుల్ ఇళ్లు ఇవ్వకుండా మోసం చేశారని, ఇంటికో ఉద్యోగం ఇస్తానని ఇవ్వలేదని, రైతులకు పంట రుణమాఫీ చేయలేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఒకే సారి రూ.2 లక్షల రైతు రుణమాఫీ, మొదటి ఏడాదిలోనే 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, రూ.500లకే గ్యాస్ సిలిండర్ వంటి ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు చెలికాని రాజబాబు, జిల్లా కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వరరావు, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రామిశెట్టి మనోహర్ నాయుడు, వేంసూరు మండల అధ్యక్షులు చంద్రశేఖర్‌రెడ్డి, వడ్లమూడి కృష్ణయ్య, మేకతొట్టి కాంతయ్య, కర్రి సత్యనారాయణ, పీసీసీ సభ్యుడు శీలం ప్రతాపరెడ్డి, నాయకులు శ్రీనివాసరెడ్డి, జగన్ మోహన్ రెడ్డి, వేమిరెడ్డి వెంకట నారాయణరెడ్డి, వెంకటనారాయణ, వెంకటరెడ్డి, వెంకటనర్సయ్య, వెంకట కృష్ణారావు, జాన్ భాషా, పిచ్చిరెడ్డి, పిల్లి బోస్ బాబు, అరవింద్ రెడ్డి, ప్రసాద్, అనీల్ కుమార్, వెంకటరత్నం, వెంకయ్య, ఆదాం పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్సీ మధు జన్మదిన వేడుకలు

మధిర/వైరా/ఎర్రుపాలెం/కారేపల్లి/ఏన్కూరు/కొణిజర్ల: ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తాతా మధుసూదన్ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ నాయకులు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మధిరలోని మానసిక వికలాంగుల సేవా సదనంలో నాయకులు అమరనేని వెంకటేశ్వరరావు, మాదల శరత్ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. నాయకులు గుర్రం భాస్కర్‌రావు, గాలిబ్ సాహెబ్, అచ్యుత్‌రావు, బుగ్గవీటి కిరణ్, కోట రాజేంద్రప్రసాద్, శ్రీనివాసరావు, శివప్రసాద్, కందుకూరు నాగబాబు, చుంచు వెంకటేశ్వర్లు, గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్సీ తాతా మధును హైదరాబాద్‌లో వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎర్రుపాలెంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంతో పాటు రామన్నపాలెంలో తాతా మధు జన్మదిన వేడుకలు నిర్వహించగా ఎంపీపీ దేవరకొండ శిరీషతో పాటు చావా రామకృష్ణ, పంబి సాంబశివరావు, యన్నం శ్రీనివాసరెడ్డి, బొబ్బిళ్లపాటి బాబురావు పాల్గొన్నారు. కారేపల్లిలో ఎంపీపీ మాలోతు శకుంతల, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ బన్సీలాల్‌తో పాటు రావూరి శ్రీనివాసరావు, అడ్డగోడ ఐలయ్య తదితరులు కేక్ కట్ చేశారు. ఏన్కూరులో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేయగా నాయకులు బానోతు సురేష్‌నాయక్, భూక్యా లాలునాయక్, పూర్ణకంటి మైసారావు, భూక్యా శివ, భూక్యా బాలాజీ, శ్రీకాంత్ పాల్గొన్నారు. కొణిజర్లలోని ఎస్టీ వెల్ఫేర్ హాస్టల్‌లో కేక్ కట్ చేసి విద్యార్థులకు పంపిణీ చేశారు. నాయకులు వై.చిరంజీవి, ఏలూరి శ్రీనివాసరావు, పొట్ల శ్రీనివాసరావు, దొడ్డపనేని రామారావు, బోడపోతుల బాబు పాల్గొన్నారు.

కరాటే పిచ్చయ్య సేవలు అభినందనీయం



కరాటే మాస్టర్ పిచ్చయ్యను సత్కరిస్తున్న మున్సిపల్ చైర్మన్ మహేష్, ఉమామహేశ్వరరావు

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి ప్రాంతంలో గత 30 ఏళ్లుగా కరాటే పిచ్చయ్య అందిస్తున్న సేవలు అభినందనీయమని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ అన్నారు. స్థానిక జేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో 30 రోజుల పాటు నిర్వహించిన వేసవి ఉచిత కరాటే శిక్షణ తరగతులు ముగింపు సందర్భంగా బుధవారం విద్యార్థులకు సర్టిఫికెట్లు, మెమొంటోలు అందించారు. శిక్షణాశిబిరంలో ప్రతిభ చూపిన విద్యార్థులను బహుమతులతో సత్కరించారు. అనంతరం కరాటే మాస్టర్ పిచ్చయ్యను సత్కరించారు. కార్యక్రమంలో ఆత్మకమిటీ చైర్మన్ వనమా వాసు, ఎస్సై బి.రాము, చిత్తలూరి ప్రసాద్, బొర్రా వెంకటేశ్వరరావు, కోటా సత్యనారాయణ, లక్ష్మీనారాయణ, సలీంమాస్టర్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌కు నివాళులు



మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న జెడ్పీ చైర్మన్ కమల్‌రాజ్, నాయకులు

చింతకాని: మండలంలోని రామకృష్ణాపురం గ్రామ మాజీ సర్పంచ్ మృతికి బుధవారం పలువురు నాయకులు నివాళులర్పించారు. మృత దేహాన్ని జెడ్పీ చైర్మన్ లింగాల కమలరాజ్, సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యుడు వెంకటేశ్వరరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యుడు జితేందర్‌రెడ్డి, గోవిందరావు, రవీంద్రబాబు, జిల్లా సమితి సభ్యులు ఏసు సందర్శించి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర నాయకులు సుబ్బారావు, మధిర నియోజకవర్గ ఇన్‌చార్జ్ భాస్కర్, మండల కార్యదర్శి గోపాలరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పుల్లయ్య, సీపీఐ మండల కార్యదర్శి మల్లికార్జున్‌రావు, మాజీ ఎంపీపీ విజయమ్మ, గ్రామ సర్పంచ్ కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు.

అమరుల ఆశయసాధనకు కృషి చేయాలి



మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి ప్రసాద్

చింతకాని: అమరుల ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ తెలిపారు. మండలంలోని కొదుమూరు గ్రామంలో సీపీఐ మండల నాయకులు, గ్రామ మాజీసర్పంచ్ బాలస్వామి ప్రథమ వర్ధంతి సభను బుధవారం నిర్వహించారు. బాలస్వామి స్మారక స్థూపం వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, కొండపర్తి గోవిందరావు, మండల కార్యదర్శి పావులూరి మల్లికార్జున్‌రావు, జిల్లా సమితి సభ్యులు కూచిపూడి రవి, నాయకులు పాతూరి వెంకటి, నక్కనబోయిన కృష్ణ, నాగార్జున్, ఎంపీటీసీ సభ్యులు నారపోగు హేమ, తదితరులు పాల్గొన్నారు.